ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 02
జూన్ 2024 , పేజీలు 06

## అవతరణ దినోత్సవ వేడుకలకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ కొరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి. అశోక్కుమార్తో కలిసి వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉన్నందున భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు సంతోష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1జూన్ సూర్య మేజర్ న్యూస్**

విత్త న డీలర్లు విత్తనాలను విడిగా విక్రయించకూడదని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలోని అను బ్రదర్స్ సీడ్స్/ ఫర్టిలైజర్ షాపును జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల గోదాంని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే





విత్తనాలను, ఎరువులను విక్రయించాలని డీలర్కు సూచించారు. విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలరు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ,ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు. స్టాకు నిలువ రిజిష్టరును, విక్రయించిన స్టాకు వివరాలను ప్రతిరోజు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన ప్యాకెట్లు, రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. డీలర్లు రైతులకు విడిగా విత్తనాలను విక్రయించకూడదని తెలిపారు. రైతులకు అంతర పంటల వల్ల అధిక దిగుబడులు వస్తాయని ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేశ్ పాండే శ్రీనివాస్, మండల వ్యవసాయశాఖ అధికారి ఖాదర్ హుస్సేన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించాలి

**- ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు విజయ ఈ రవికుమార్**



2 లో



## నిరంతరం పటిష్ట భద్రతను నిర్వహించాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్**

**నిర్మల్,జూన్ 1, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు తెరిచి ఈవీఎంలను పరిశీలించారు.నిరంతరం పటిష్ట భద్రతను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి,గాజుల రవి,గంగ్రడత్ రమేష్లు, రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కౌంటింగ్ పరిశీలకులుగా విజయ ఈ రవికుమార్







**మంచిర్యాల, జూన్01,సూర్య మేజర్ న్యూస్ :** లోకసభ ఎన్నికలు-2024లో 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజవర్గానికి మే 13న జరిగిన పోలింగ్కు సంబంధించి జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ నెల 4న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి కౌంటింగ్ పరిశీలకులకు నియమితులైన విజయ ఈ రవికుమార్ ఎస్.సి. ఎస్.



జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్, డి.సి.పి. అశోక్కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్లు మర్యాద పూర్వకంగా కలిగి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డులు అందిస్తాం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 జూన్ సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని పనులు పూర్తయిన పాఠశాలల్లో డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ చాక్బోర్డులు అందజేస్తామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ మండలం చిర్రకుంటలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శపాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ప్రధానమైన అన్ని పనులు పూర్తవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కిటికీలు, వెంటిలేటర్లు, టాయిలెట్లకు సంబంధించిన చిన్న చిన్న మరమ్మతుల పనులు మిగిలివుండటం గమనించి.. అవి కూడా సత్వరమే పూర్తయ్యేట్లు చూడాలని తెలిపారు. పాఠశాలకు అవసరమయ్యే డ్యూయల్ డెస్కు, గ్రీన్ చాక్బోర్డుల కోసం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి భరత్ కుమార్ను ఆదేశించారు. అలాగే పాఠశాలల పైకప్పు లీకేజీలను అరికట్టడానికి రూఫ్ మెంబ్రెన్స్ షీట్లను ప్రయోగాత్మకంగా చేపట్టాలని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీరు సూచించారు. పాఠశాల గదులను పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల నిర్వహణను మెరుగుపరచాలని మండల విద్యాశాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేశ్పాండే శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి మనుకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### స్క్వాడ్ టీమ్ ఆధ్వర్యంలో

# విస్తృత తనికీలు

**పెంచికల్పేట్ ,జూన్ 1సూర్య మేజర్ న్యూస్,**

పెంచికల్పేట్ మండలంలోని శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని దుకాణదారులకు హెచ్చిరించడం జరిగిందని ఏ డి ఏ రాజుల నాయుడు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కు పలు సూచనలు చేసారు. రైతులు నేలని పట్టి విత్తనాలను ఎంచుకోవాలని హైబ్రిడ్ విత్తనాలన్నీ ఒకే రకం దిగుబడిని ఇస్తాయని ,రైతులు పంట యాజమాన్య పద్దతులను నీటి ఏడ్డది,నేల సారం పాటించిలాని,అలాగే వర్షం దారం పై వేసుకొని రైతులు మధ్యస్తంగా కాయలు వచ్చేలా విత్తనాలను ఎంచుకోవడం ఉత్తమం,ఒకే రకం విత్తనాలను కొనగోలు





మేరకు మండలం స్థాయి స్క్వాడ్ టీమ్స్ అగ్రికల్చర్, రెవిన్యూ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న విత్తన దుకాణాలు ,గోదాములలో తనిఖీ చేసారు.ఈ తనిఖీలో నకిలీ పత్తి విత్తనాలు ఎవరైనాఅమ్మితేవారిపైచట్ట పరమైన చర్యలు తీసుకుంటామని,అలాగే కోసం రైతులు పోటీ పడి అధిక ధరలు చెల్లించి నష్ట పోవద్దని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న ఏఈఓ.లసలహాలు సూచనలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో దొంగతనం

**లక్ష్మణ చాంద,జూన్ 1సూర్య మేజర్ న్యూస్,**

ఎల్లమ్మ ఆలయంలో శనివారం దొంగతనం జరిగింది. హుండీ



ఎత్తుకెళ్లిన దొంగలు అమ్మ వారి మంగళ సూత్రం మట్టెలు , నగలు ఎత్తు కెళ్లారు. సంఘటన స్థలానికి పోలీస్ లు డాగ్ స్క్వాడ్ తో వచ్చి పరిశీలించారు. మామడ ఎస్ ఐ సందీప్ అధ్వర్యంలో లక్ష్మణ చాంద పోలీస్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓట్ల లెక్కింపు కార్యక్రమ అనంతరం జిల్లాలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### - జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1జూన్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలు-2024లో రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు భాగంగా ఈ నెల 13న జరిగిన పోలింగ్ కు సంబంధించి జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సంబంధిత ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనంతరం జిల్లాలో ఎలాంటి



అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ రోజున పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశించారు . భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత జిల్లాలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం,బాణసంచా కాల్చడం వంటి వాటికి ఎలాంటి పర్మిషన్ లేదని తెలియజేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసినట్లయితే వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ముగించాలని తెలియజేశారు.

## అడ్వకేట్ చేను రవికుమార్ని సన్మానించిన బెల్లంపల్లి 12టైర్స్ లారీ ఓనర్స్

**బెల్లంపల్లి టౌన్, జూన్ 1 సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఇటీవల బెల్లంపల్లి 10టైర్స్ లారీ ఓనర్స్, 12టైర్స్ లారీఓనర్స్మధ్య అసోసియేషన్ సభ్యత్వం కోసం ఎరుపడ్డ వివాదం కోర్టుకు ఎక్కింది.మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీలో కేస్ దాకలు చేసి ఇరు వర్గాల మధ్య రాజీ కుదుర్చి బెల్లంపల్లి లైన్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్లో 10టైర్స్ లారీ ఒనర్స్తో పాటు 12టైర్స్ లారీ ఓనర్స్కు అసోసియేషన్ నియమాల ప్రకారం సభ్యత్వం ఇవ్వడానికి జరిగిన ఒప్పందానికి కృషిచేసిన అడ్వకేట్ చేను రవిని 12టైర్స్ లారీ ఓనర్స్ సన్మానము చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల ప్రతినిధి,01,జూన్,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 21 వేల 955 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 43 వేల 210 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి 204 కోట్ల 3 లక్షల రూపాయలు సంబంధిత రైతు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 1 లక్షా 40 వేల 499 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, 1 లక్ష 12 వేల 253 మెట్రిక్ టన్నుల ధాన్యం, 18 వేల 900 మంది రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ ఇతరత్రా మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన గన్నీ సంచులు, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరిధాన్యంను ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన మేరకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

## అయోధ్య రాముని పాదుకల శిల్పికి సన్మానం

**తలమడుగు,01,జూన్,సూర్య మేజర్ న్యూస్ :**



తలమడుగు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ద్వారా శనివారం అయోధ్య బాల రాముని కి పాదుకలు చేసినటువంటి హైదరాబాద్కి చెందిన శిల్పి రామచంద్ర చారినీ ఘనంగా సన్మానించడం జరిగింది. బారంపూర్ కొండపైన వెలసిన వెంకటేశ్వర స్వామీ ఆలయంలో అలాగే తలమడుగు వెంకటేశ్వర ఆలయంలో దేవత మూర్తులకు అభరణాలు చేయడానికి వచ్చిన శిల్పిని గ్రామస్తులు ఘనంగా సన్మానించగా ఆలయ వేద పండితుడు కళ్యనచర్యులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఇంద్రాసేనా రెడ్డి ఉపాధ్యక్షుడు మంథే రమేష్, కటిపెల్లి రామ్ రెడ్డి,జలం వెంకటేష్, పులాజీ బాబా ధ్యాన్మందిర్ నిర్వాహకుడు అశోక్,సత్యపల్,సతీష్,బడిగారి శ్రీకాంత్,మార్కండి రూపేష్,అల్లూరి స్వామి రెడ్డి తదితరులు పాల్లోన్నారు.

## మెరిట్ స్టూడెంట్ కు సన్మానం

**కాసిపేట,జూన్ 1,సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండలంలోని సోమగూడెంకు చెందిన గుజ్జుల రాజేంద్రప్రసాద్ రెండో కుమార్తె గుజ్జుల సిరి కుందన కు ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో బైపీసీ గ్రూప్ నందు రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ రావడం జరిగిన విషయం తెలుసుకున్న గొంది వెంకట రమణ సిరికుందన ను సన్మానించి, 10,116 రూపాయలను ప్రోత్సహాకరంగా ఇచ్చారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు,ఊరుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



## ఏకరీతి దుస్తుల స్టిచ్చింగ్ని పరిశీలించిన జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ కటకం మధుకర్



**పెంచికల్పేట్ ,01,జూన్,సూర్య మేజర్ న్యూస్ :**
పెంచికల్పేట్ మండలంలోని పలు పాఠశాల లకు ఏకరీతి దుస్తుల కుట్టే వారి వద్దకు వెళ్లి పరిశీలించారు. పిల్లలకు సరి పడేలా చూసుకొని కుట్టాలన్నారు. అలగే జూన్ 5 వ తేదీ వరకు పూర్తి చేసి పాఠశాలలకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సి సి ఓ విఠల్ సుశీల పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయండి

**- బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్**

**మందమర్రి టౌన్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్.**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూన్ 1 నుండి 3వ తారీకు వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ముగింపు ఉత్సవాల కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం మందమర్రి పట్టణంలోని టిబిజికెఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని పాత బస్టాండ్లో ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి,అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ముగిసిన,గెలిచిన కార్మిక సంఘానికి నేటికీ గుర్తింపు పత్రం ఇవ్వనందున,గతంలో బిఆర్ఎస్ హాయంలో అన్ని సంఘాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని సంఘాలను ఆహ్వానించడం జరిగిందని,అదే విధంగా సింగరేణిలో నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో టిబిజికేఎస్తో పాటు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు సంపత్,ఆశోక్ రాజశేఖర్,వీరారెడ్డి,లింగన్న,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



### ఆపరేషన్ ఖగార్తో

## విప్లవోద్యమం అంతం కాదు

**- ఆరులక్షల మంది సైన్యంతో కేంద్రం దండకారణ్యంలో ఆదివాసీ ప్రజలపై యు ద్ధం చేస్తోంది - ప్రజలు సంఘటితంగా తిప్పి కొట్టాలి - హిందూత్వ దేశాన్ని రాష్ట్రంగా చేయాలని చూస్తున్న పీఎం మోదీ, హెూం మినిస్టర్ అమిత్షాలు- కటకం సుదర్శన్ వర్ధంతి సభలో విరసం రాష్ట్ర నేత పీ.నాకపాణి**



**బెల్లంపల్లి, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్:**
దేశంలోని దండకారణ్యంలో ఉన్న లక్షల కోట్ల రూపాయల విలువగల ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజలపై దండకారణ్యంపై ఆరు లక్షల మంది సైన్యంతో యుద్ధం చేస్తుందని విప్లవ రచయితల సంఘం విరసం రాష్ట్ర నాయకుడు పీ.నాకపాణి అన్నారు. శనివారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ పోలిట్ బ్యూరో సభ్యుడు దివంగత కటకం సుదర్శన్ ప్రథమ వర్ధంతి సభకు పాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కటకం సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన సుదర్శన్ కు నివాలులర్పించారు. ఈ సభకు కటకం సుదర్శన్ చిన్న సోదరుడు కాంగ్రెస్ నేత కటకం సతీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాణి మాట్లాడుతూ మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కటకం సుదర్శన్ దండకారణ్యంలో నిర్మించిన ఉద్యమం నేడు ఆదివాసి ,గిరిజనుల అండ దండలతో కొనసాగుతుందన్నారు. అక్కడ ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర హెూంమంత్రి అమిత్షాలు దండకారణ్యంలో బలంగా ఉన్న మావోయిస్టు ఉద్యమాన్ని లేకుండా చేస్తామని ప్రగల్భలాలు పలుకుతున్నారన్నారు. ఇప్పటివరకు గడిచిన నాలుగు నెలల్లో 127 మంది ఆదివాసి గిరిజనులను, మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపారని ఆయన ఆరోపించారు. బెల్లంపల్లికి చెందిన కటకం సుదర్శన్ 50 ఏళ్ల తన సుదీర్ఘ విప్లవ ఉద్యమ ప్రస్థానంలో అలుపెరుగని విప్లవ వీరునిగా దేశవ్యాప్తంగా పేరు గడించారని ఆయన తెలిపారు . ఆరు లక్షల మంది సైన్యంతో ఆదివాసి ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం డ్రోన్, బాంబు ,వైమానిక దాడులు చేస్తూ బూటకపు ఎన్కౌంటర్లు కొనసాగిస్తూ హత్యలకు పాల్పడుతుంద న్నారు. ఈ హత్యకాండను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు సంఘటితంగా తిప్పి కొట్టాలని ఈ కేంద్ర ప్రభుత్వం కొన సాగిస్తున్న ఆపరేషన్ ఖగార్ ను నిలిపే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పాల్గొన్న అమరుల భందు మిత్రుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి పద్మకుమారి,సీపీ ఐఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టీ శ్రీనివాస్, ప్రముఖ కవి రచయిత అల్లం రాజయ్య, రాష్ట్ర మాజీ మావోయిస్టు మహ్మద్ హుస్సేన్ లు సైద్ధాంతిక వేత్త గురిజాల రవీందర్ రావు, తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి లు మాట్లాడుతూ మావోయిస్ట్ అగ్రనేత కటకం సుదర్శన్ పీడీత ప్రజల పక్షాన పోరాడి ప్రజల కోసం భూమి భుక్తి, విముక్తి కోసం తన ప్రాణాలర్పించారని వక్తలు పేర్కొన్నారు. దండకారణ్యంలో భారత సైన్యం చేస్తున్న హత్యకాండను కేంద్ర ప్రభుత్వం నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. మావోయిస్ట్ ల సమస్య శాంతి భద్రతల సమస్య కాదని సామాజిక ఆర్థిక సమస్యగా పాలకులు చూడాలని వారు డిమాండ్ చేశారు. యాభై ఏళ్లుగా కొనసాగుతున్న మావోయిస్ట్ పార్టీ ఉద్యమం నేడు పాలక ప్రభుత్వాలకు ప్రత్యర్థిగా మారిపోయిందని పేర్కొన్నారు. అమరుడు కటకం సుదర్శన్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ప్రతినిభూనాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఖడ్గం సుదర్శన్ సోదరులు కటకం రఘు,కటకం కమలాకర్, ప్రజా సంఘాల నాయకులు బాలసాని రాజయ్య, కామెర గట్టయ్య, ఆముదాల అంజన్న, గంట సత్యనారాయణ రాజగోపాల్లతో పాటు ప్రజాకళా మండలి జిల్లా కన్వీనర్ ఆడెపు సమ్మయ్య, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరరై కటకం సుదర్శన్కు నివాళులర్పించారు.

## బ్యాంకు రుణాలు చెల్లించడంలో మహిళా సంఘాల పాత్ర భేష్

**- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్**



**బోథ్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుంచి రుణాలు తీసుకొని తిరిగి బ్యాంకు రుణాలు చెల్లించడంలో మహిళా సంఘాల పాత్ర బెష్‌గా ఉందని ఆదిలాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్ అన్నారు. శనివారం బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 19 సంఘాలకు 100. 50 లక్షలు రుణాల పంపిణీ రుణమేల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు బ్యాంక నుంచి పొందుతున్న రుణాలను తీసుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. బోథ్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో బ్యాంక్ నుంచి తీసుకుంటున్నా రుణాలు సక్రమంగా చెల్లించడం వల్ల ఈరోజు బ్యాంకులో ఒక సంఘం కూడా డిఫాల్ట్ డిఫెన్స్ సంఘాలు లేకుండా నడుస్తున్నాయి అంటే ఐకెపి సేర్ఫ్ సంస్థలో పనిచేస్తున్నా వివోఎలు సీసీలు ఇటు బ్యాంక్ మేనేజర్ క్షేత్రాధికారి బ్యాంక్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల సంఘాల పనితీరు బాగుందని కొనియాడారు. బ్యాంకు నుంచి తీసుకుంటున్నా రుణాలను స్వయం ఉపాధి పొంది మహిళలు పురుషులతో సమానంగా వ్యాపార రంగంలో దూసుకెళ్లాలని మహిళలని కోరారు. ప్రతి తల్లి తమ పిల్లలకు మంచి విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దావలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. చదువు ప్రాముఖ్యత చదువు వల్ల కలిగే లాభాలు చదువు లేకపోవడం వల్ల కలిగే నష్టాలు మహిళా సంఘాలకు వివరించారు. ప్రతి సంఘం మంచి సూత్రాలు పాటించాలని క్రమం తప్పకుండా సమావేశాలు పుస్తక నిర్వహణ, మహిళలే స్వయంగా లావాదేవీలు నిర్వహించుకోవాలని బ్యాంకు వచ్చేటప్పుడు డబ్బులు లెక్కపెట్టి బ్యాంకులో కట్టే డబ్బులు స్వయంగా బ్యాంకు వచ్చి చెల్లించాలని అన్నారు. లావాదేవీలపై ఇతరులపై ఆధారపడకుండా తమకు తామే లావాదేవీలను నిర్వహించుకోవాలని మహిళలని కోరారు. స్వయం సహాయక సంఘాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలైన వడ్డీ లేని రుణాలు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన ఎస్బిఐ వ్యక్తిగత భీమా పథకాలలో చేరి జీవితాలకు భద్రత కల్పించుకోవాలి అని మహిళలని కోరారు. బ్యాంకు నుంచి రుణాలు పొంది తిరిగి సక్రమంగా బ్యాంకు రుణాలు చదివించే సంఘాలకు వడ్డీ లేని రుణాలు వర్తిస్తానని. అటువంటి సంఘాలకు మరింత రుణాలు పెంచి ఇస్తామని అన్నారు. బోథ్ మండలంలో గ్రామీణ ప్రాంతాలలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులు 2023-2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ప్రథమ శ్రేణిలో గ్రేడ్ వన్‌లో ఉత్తీర్ణులైనా 50 మంది విద్యార్థిని విద్యార్థులకు శాలువతో సన్మానించి ప్యాడ్లను పెన్నులను ఆర్ యం ప్రభుదాస్ వారి చేతుల మీదుగా అందజేశారు. బోథ్ టిజిబి మేనేజర్ రాథోడ్ ప్రహ్లాద్ మాట్లాడుతూ బ్యాంకు నుంచి రుణాలు పొంది తిరిగి సక్రమంగా కడుతున్న మహిళా సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంక్ మేనేజర్‌గా బ్యాంకు రుణాలు ఇవ్వడం మా బాధ్యత అని అదే స్థాయిలో తీసుకున్న రుణాలను స్వయం సహాయక సంఘ సభ్యులు తిరిగి చెల్లించడం కూడా సంఘాల బాధ్యతను అని అన్నారు. ప్రతి సంవత్సరం స్వయం సహాయక సంఘ సభ్యులకు సంఘాలకు లక్ష్యం మేరకు రుణాలు అందిస్తున్నామని. ఈ రుణాల అందించడంలో ఐకెపి సేర్ఫ్ సమస్త ఉద్యోగులైన ఏపీఎం సీసీలు వివో ఏలు బ్యాంక్ మిత్రుల సహకారంతో రుణాల పంపిణీ వసూలు విజయవంతం చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజులు మహిళా సంఘాలకు మంచి రోజులు రానున్నాయని ఒక్కొక్క మహిళా 5లక్షల వరకు రుణాలు పొందే వెసులుబాటు ఉంటుందని అన్నారు. అంతకుముందుఈ రుణమేల వితరణ కార్యక్రమంలో బోథ్ ఐకెపి ఎపిఎం మాధవ్ మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సాయి సమత్ క్యాషియర్ ప్రశాంత్ అకౌంటెంట్ రమేష్ ఐకెపి సిసిలు ఎం గంగాధర్ విజయలక్ష్మి బి గంగాధర్ బ్యాంకు మిత్ర జ్యోతి, వివోఏలు రాజు మధుసూదన్ భీమ్రావు పాటిల్ భాగ్యలక్ష్మి స్వప్న లక్ష్మి గంగామణి దత్తు బిక్కు బ్యాంక్ సిబ్బంది వినోద్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత మార్చిన భర్త

**కాసిపేట,జూన్ 1, సూర్య మేజర్ న్యూస్**

భార్యను హత మార్చిన ఘటన కాసిపేట మండలంలోని మామిడి




గూడెం గ్రామంలో జరిగింది. మామిడి గూడెం గ్రామానికి నగవత్ దేలు తన భార్య అయిన నగవత్ మరోనిని శుక్రవారం గొడ్డలితో తలపై విచక్షణారహితంగా కొట్టి హతమార్చి,పరారీలో ఉండగా కాసిపేట పోలీసులు అతనిపై కేసు నమోదు చేయగా, శనివారం నేరస్తున్ని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

## ఈ నెల 4న ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలి

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్**

**మంచిర్యాల,01,సూర్య మేజర్ న్యూస్ :**

డి.ఎస్.సి., ఎస్.జి.టి., స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకొని సంబంధించిన స్టడీ మెటీరియల్ / బుక్ ఫండ్ కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని రూమ్ నం. 5లో గల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఈ నెల 4వ తేదీన ఉదయం 11 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల లోగా హాజరు కావాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు అయ్యే అభ్యర్థులు బి.సి. స్టడీ సర్కిల్ బుక్ ఫండ్ దరఖాస్తు ఫారం, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ మెమోలు, డి.ఈ.డి. / బి.ఈడి. మెమో, టి.ఈ.టి. మెమో, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు ప్రతి, డి.ఎస్.సి. దరఖాస్తు నంబర్ (టి.జి.పి.ఎస్.సి. రిక్రూట్మెంట్ దరఖాస్తు నంబర్), అభ్యర్థి బ్యాంక్ పాస్బుక్ మొదటి పేజీ జిరాక్స్ ప్రతి లతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## ఖానాపూర్ మండలంలో ఎక్సైజ్ అధికారుల దాడి

**ఖానాపూర్ రూరల్,జూన్1,సూర్య మేజర్ న్యూస్**

నర్సింహారెడ్డి ఎక్సజ్ డిప్యూటీ కమీషనర్ ఆదిలాబాద్ ఆదేశాల మేరకు ఎంఏ. రాజాక్ డిపి ఈ ఓ నిర్మల్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మండల్‌లోని ఇక్బాల్పూర్,గోసంపల్లి, బీర్నంది, కొమ్ముతాండ, సత్తన్నపల్లి గ్రామాల్లో ఎక్సజ్ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించగా 6 కేసులు నమోదు చేసి 4 గురుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 18 లీటర్ల నాటు సారాయిని స్వాదినం చేసుకొని 2600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ సి ఐ ఎండ్. అక్బర్హుస్సన్, నిర్మల్ ఎక్సజ్ ఎస్ ఐ వసంత రావు, డీటీఫ్ ఎస్ ఐ సింధు, బైంసా ఎస్ఐ నిర్మల పాటిల్,సిబ్బంది పాల్గొన్నారు.



### సేఫ్టీ సమావేశాన్ని

## బహిష్కరించిన కార్మికులు



**శ్రీరాంపూర్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్ ఆర్ పి,సిఎస్పి ఆర్కే 5 లో శనివారం యాజమాన్యం నిర్వహించిన సేఫ్టీ సమావేశాన్ని డి.వై.జి.ఎం.వైఖరికి నిరసనగా కార్మికుల పట్ల చూపుతున్న నిరంకుశ వివక్షతో పొందుతున్న రాక్షస ఆనందాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు సమావేశాన్ని బహష్కరించినారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ సంస్థ సి అండ్ ఎండి బలరాం 70 ఎం టీ ఉత్పత్తి సాధించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న తరుణంలో సిఎస్పీలో డి వై జి ఎం డివి రావు అందుకు విరుద్ధంగా కార్మికుల పట్ల నిరంకుశ నియంత వైఖరిని ప్రదర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి అప్రతిష్ట పాలు చేయడం కోసం చేస్తున్న వైఖరికి నిరసనగా నేడు కార్మికులు సేఫ్టీ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని అన్నారు. మహిళా కార్మికుల పట్ల చూపుతున్న విధానం సిగ్గుచేటని వారితో హార్డ్ వర్క్ చేపిస్తూ వాష్ రూమ్ కూడా వాడకుండా ఆర్డర్లు వేస్తున్న ఇ డివై జిఎం విధి విధానాలు మార్చుకోకపోతే ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ప్లానింగ్ మజ్దూర్‌లను షిఫ్టులు మార్చి కార్మికులను మానసికంగా వేధిస్తూ 3 నెలలు ఒక సంవత్సరం ఉన్న కార్మికులను జనరల్ షిఫ్ట్ నుండి షిఫ్ట్‌లకు మార్చడం కార్మికులపై కనీస సానుభూతి చూపకపోవడం డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తూ వారి ఇంక్రిమెంట్లు ప్రమోషన్లను కన్ఫర్మేషన్‌ను ఆపి వారిని మానసికంగా హింసించడం వారి రాక్షస ఆనందానికి నిదర్శనమని అన్నారు. కార్మికులకు సరైన రూమ్స్ వసతులు స్కూటర్ పార్కింగ్‌లు డిస్ట్రిబ్యూషన్ షేడ్స్ వాటర్ కల్పించకపోవడం డి వై జి ఎం కు నచ్చని వారిని క్రింది స్థాయి సూపర్వైజర్, ఇంజనీర్లను బెదిరించి వారి ద్వారా కంప్లైంట్ రాయించుకొని చార్జ్ షీట్ ఇవ్వడం లాంటి పనులు చేస్తూ సైకోలాగా ప్రవర్తిస్తున్న ఇతని ఆగడాలను 3 సంవత్సరాలుగా భరిస్తున్నారని అన్నారు. అతని ప్రవర్తన మార్చుకోవాలని అనేకమార్లు ఐఎన్టీయూసీతో సహా అన్ని కార్మిక సంఘాలు ఎస్ఆర్పి జిఎంకి ఫిర్యాదు చేసి చెప్పించిన ఇతని ప్రవర్తన మారడం లేదు,అంతేకాక ఇతనిపై సిహెచ్ పిలో నిర్మాణంలో అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయి వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. మే 24 న నిర్వహించిన సేఫ్టీ సమావేశాన్ని కూడా సేఫ్టీ కమిటీ మెంబర్లు కూడా సమావేశాన్ని, బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అయినా ఈ అధికారికి ప్రవర్తనలో మార్పు రాకపోవడం సిగ్గుచేటని ఇతని మానసిక ప్రవర్తన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం తక్షణమే వారి విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రెటరీ లతీఫ్,బ్రాంచ్ నాయకులు తిరుపతిరెడ్డి, ఆర్ శ్రీనివాస్, గుండా సత్తయ్య, పిట్ నాయకులు సి ఎస్ పి అన్ని షిఫ్టుల కార్మికులు పాల్గొనడం జరిగింది.

### పత్తి విత్తనాలను

## రైతులకు సరిపడా అందుబాటులో ఉంచాలి

**మందమర్రి టౌన్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని రైతులకు సరిపడా పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దాసరి రాజేశం, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మల్లేశం, మండల వ్యవసాయ విస్తరణాధికారి ముత్యం తిరుపతి లు విత్తనాల విక్రయ దారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ విత్తనాలు అమ్మే షాపులను టాస్క్ ఫోర్స్ టీమ్ గా ఏర్పడి తనిఖీలు నిర్వహించి విత్తన నిల్వలను పరీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి డీలర్ ఎప్పటికప్పుడు విత్తన లభ్యత అందుబాటు, తదితర వివరాలను బ్లాక్ బోర్డు పై నమోదు చేయాలనీ, అమ్మే విత్తనాల వివరాలు ప్రతి రైతు పేరు వివరాలతో ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని, రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని, రోజువారి నిలువల వివరాలను వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని సూచించారు. లూజ్ విత్తనాలు, కాలపరిమితి చెల్లిన విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణం యజమానులను హెచ్చరించారు.



# కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## - ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు విజయ ఈ రవికుమార్

**మంచిర్యాల ప్రతినిధి,01జూన్,సూర్య మేజర్ న్యూస్ :**



లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా జూన్ 4వ తేదీన జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు విజయ ఈ రవికుమార్ ఎస్.సి.ఎస్. అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), 003-బెల్లంపల్లి (ఎస్.సి) శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి బి. రాహుల్, డి.సి.పి. అశోక్కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ.,ఆర్&ఆర్), 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి డి.చంద్రకళ, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి మే 13న జరిగిన పోలింగ్కు సంబంధించి జిల్లాలోని



002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లకు జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్లు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్ నెట్, త్రాగునీరు ఇతరత్రా పూర్తి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**కాసిపేట,జూన్ 1,సూర్య మేజర్ న్యూస్**



కాసిపేట మండలంలోని దేవాపూర్, ముత్యంపల్లి, కాసిపేట గ్రామ పంచాయితీలను శనివారం జిల్లా పంచాయతీ అధికారి డి వెంకటేశ్వర్ రావు సందర్శించారు. గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించి కంపోస్ట్ పిట్ లో కంపోస్ట్ ఎరువును తయారి విదానమును పరిశీలించి, కంపోస్ట్ పిట్ నందు వానపాములు బ్రతికి ఉండేలా చూడాలని సూచించారు. కంపోస్ట్ ఎరువు తయారు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, తయారు చేసిన కంపోస్ట్ ఎరువును నర్సరీ, పల్లె ప్రకృతి వనంలోని మొక్కలకు వినియోగించాలని, కంపోస్ట్ ఎరువును విక్రయించి అట్టి రూపాయలను గ్రామ పంచాయితీ సాధారణ నిధిలో జమచేయాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. గ్రామంలోని పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయించాలని, గ్రామంలో ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనబడకుండా చూసుకోవాలని, ప్రతీ రోజు రహదారులు, మురుగు



కాలువలను శుభ్రం చేయుట, గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ పంచాయితిలను పరిశుభ్రంగా ఉండే విదంగా చూసుకోవాలని, సేకరించిన డ్రై వేస్ట్ ను, ప్లాస్టిక్ వస్తువులను విక్రయించి అట్టి రూపాయలను గ్రామ పంచాయితీ సాధారణ నిధిలో జమచేయాలని సూచించారు. పల్లె ప్రకృతివనాలను, క్రీడా ప్రాంగణాలు పరిశీలించారు. కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి కొంక నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు మేఘన, సౌందర్య పాల్గొన్నారు.

### పాఠశాలల అభివృద్ధి

# వేగవంతం చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల,01,జూన్,సూర్య మేజర్ న్యూస్ :**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులు వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండలం విలేజ్ నస్పూర్,



తీగల పహాడ్, సీతారాంపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తు పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ పనులతో పాటు తరగతి గదుల మరమ్మత్తులు, బాలికల కొరకు ప్రత్యేకంగా మూత్రశాలల పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అన్నదానం

**లోకేశ్వరం,జూన్ 01,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రానికి చెందిన వంశీక్రిష్ణ పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో భైంసా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ యం.ఆంజనేయులు మండుటెండను సైతం లెక్కచేయకుండా నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో గల నిరుపేదలకు అభాగ్యులకు,యాచకులు,వికలాంగులకు దాదాపు 90 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం. సుకుమార్ పాల్గొన్నాడు.



# చదువుతో పాటు క్రీడలు అవసరం..జిఎం ఏ మనోహర్





**మందమర్రి టౌన్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమని, క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి దోహదపడతాయని మందమర్రి సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏరియాలో నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏరియా వర్క్స్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)ఆధ్వర్యంలో మందమర్రి, బెల్లంపల్లి, సోమగూడెం, రామకృష్ణాపూర్ స్టేడియాలలో నెల రోజుల పాటు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించుకోవడం జరిగిందని, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్ వంటి క్రీడలలో నిష్ణాతులైన కోచులను నియమించి, శిక్షణను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్ అండ్ పి సి ఎస్ఎస్ఓ రవి, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చిన్నయ్య, సింగరేణి మైదానం ఇంచార్జ్ నస్పూరి తిరుపతి, కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా సకలహంగులతో ముస్తాబైన కలెక్టరేట్ భవనం



**నిర్మల్,జూన్ 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు ( ఆదివారం) జరిగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవము పురస్కరించుకొని సర్వాంగ సుందరంగా సకలహంగులతో చూడడానికి రెండు కళ్ళు సరిపోవు అనే విధంగా వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్ భవన ప్రాంగణం.

## అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్.**

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం మందమర్రి పాలచెట్టు ఏరియా లోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, హోమాలు నిర్వహించి హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో ఆలయ అర్చకులు కృష్ణచైతన్య ఆచార్యుల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జయంతి సందర్భంగా స్వామి వారిని ప్రత్యేక పూలతో అలాంకరించారు, స్వామి వారిని దర్శించుకునేందుకు దేవాలయం భక్తులతో కికిటలాడాయి. హనుమాన్ భక్తుల శ్రీ రామ నామ స్మరణతో ఆలయం మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ మాల ధారణ సమయంలో స్వాములు ఉపవాస దీక్షతో కఠోరనియమ నిష్ఠలతో స్వామిని పూజిస్తూ, దీక్షా కాలాన్ని పూర్తిచేసి మాల విరమణకై కొండగట్టుకు తరలి వెళ్తున్న స్వాములకు స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శంకర్ రావు, నలువల సమ్మయ్య యాదవ్, నూనె సదానందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు పరిశీలకులు అనిల్ కుమార్ పాండే కు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**నిర్మల్ ,జూన్ 1, సూర్య మేజర్ న్యూస్**

సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో నిర్మల్, ముధోల్, ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు పరిశీలకులు అనిల్ కుమార్ పాండేకు శనివారం పుష్పగుచ్చం, నిర్మల్ కొయ్యబొమ్మను అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహణ, వివిధ అంశాలపై ఆయన కలెక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**లోకేశ్వరం ,జూన్ 1, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని రాజార గ్రామంలో శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ నెలలో ప్రతి మొదటి, మూడో శనివారం శిశువులకు టీకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్, ఏఎన్ఎం లక్ష్మి, గోదావరి, అంగన్వాడీ టీచర్లు లలిత, పద్మ, శోభ, ఆశావర్కర్లు మమత, సవిత, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ షాప్లోని మిషన్ షాప్ పంపు సెక్షన్ ఉద్యోగులకు ప్రశంసాపత్రం

**మందమర్రి టౌన్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్.**

పాడై పోయిన మిషన్లను అంకిత భావంతో వాటిని బాగు చేసి, తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చిన ఏరియా వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న వర్క్ షాప్ పంపు సెక్షన్ మిషన్ షాప్, ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులను శనివారం వర్క్ షాప్ యాజమాన్యం అభినందించి,ప్రశంసా పత్రాలతో బాటు బహుమతులు సైతం అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా అక్టోబర్ నెలలో మందమర్రి,బెల్లంపల్లి ఏరియాలకు గోదావరి నీరు అందిస్తున్న 125 హెచ్పి పంపు షాఫ్ట్ విరిగి, పాడైపోగా దానిని మిషన్ షాప్ పంపు సెక్షన్ కార్మికులు ఎటువంటి ఓటి ఆశించకుండా, స్వచ్ఛందంగా 24 గంటలు పని చేసి కొత్త షాఫ్ట్ తయారు చేసి, పంపులు మరమ్మతులు చేసి, బెల్లంపల్లి మందమర్రి ఏరియాలకు గోదావరి నీరు అందజేయడం జరిగిందని వివరించారు. ఎలక్ట్రికల్ సెక్షన్ నందు 150,125 హెచ్పి మోటర్ లెగ్స్ విరిగి,పాడైపోగా,ఆ మోటార్లను తిరిగి రిపేర్ చేసి అందించినందుకు వర్క్ అధికారులు ఎలక్ట్రికల్ సెక్షన్ కార్మికులను సత్కరించారు. సత్కారం పొందిన వారిలో యాక్టింగ్ చార్జండ్ వై శ్రీనివాస్, టీ మిషినిస్ట్ జి చక్రపాణి,మిషినిస్ట్ ఎండీ రియాజుద్దీన్, టి మిషినిస్ట్ జహదాలి,యాక్టింగ్ చార్జర్ పి బానయ్య, ఫిట్టర్లు హేమంత్,డి అంజయ్య,జనరల్ మజ్దూర్ పి కృష్ణలు సత్కారం పొందారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ డిజిఎం నాగరాజు నాయక్, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, వర్క్ షాప్ ఎస్ఈ కృష్ణారెడ్డి, నాగుల శ్రీనివాస్,సత్య గౌడ్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ టి వెంకటస్వామి, ఏఐటీయూసీ నాయకులు పెద్దపల్లి బాణయ్య, టేకుమట్ల తిరుపతి, సిహెచ్పి శర్మ,పారెపల్లి రాజేశం, మస్కా భూమయ్య, కార్యాలయ పిఏ జాడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రత అవగాహన సదస్

**శ్రీరాంపూర్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఆర్కే 7 గనిలో ఫాటల్ ఫ్రీ జూన్ 2024 ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమానికి శనివారం ముఖ్యఅతిథిగా ఏరియా సింగరేణి జీఎం.బి సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ జూన్ మాసంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి కృషి చేయాలని, ప్రమాద రహిత జూన్ నెలగా తీర్చిదిద్దడానికి రక్షణతో ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ ప్రత్యేక భద్రత అవగాహన సదస్సు జూన్ 1 నుండి జూన్ 30 వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్క గని, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అధికారులు తప్పనిసరిగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ కు అనుగుణంగా పనిచేయాలని పనిలో నైపుణ్యాన్ని సాధించి ఉత్పత్తిని పెంచే దిశగా ప్రయాణించాలని సూచించారు. ఆర్కే 7 గనిని ఒక బంగారపు గనిగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ రాముడు మాట్లాడుతూ క్రమశిక్షణ, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ఎన్ శ్రీధర్, ఇన్చార్ట్ ఏరియా రక్షణాధికారి అమర్నాథ్ రెడ్డి, గని రక్షణాధికారి రవిశంకర్ వత్స,పిట్ ఇంజనీర్ ప్రవీణ్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వర్ రావు, పిట్ కార్యదర్శి బీర రవీందర్, సంక్షేమ అధికారి సంతన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఏది -సామజిక తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి

**భైంసా,జూన్ 01,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సామజిక తెలంగాణ ఉద్యమకారుల పట్ల గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే నేటి ప్రభుత్వం అనుసరిస్తే తగిన గుణపాఠం చెప్పి తీరుతామని సామజిక తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి అన్నారు. ఇకనైనా నిజమైన ఉద్యమ కారులను గుర్తించి సమన్యాయం చేయాలనీ డిమాండు చేశారు. లేని ఎడల భవిష్యత్తులో ఉద్యమాన్ని చేపట్టుతామని,హెచ్చరించారు.



## సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**మందమర్రి టౌన్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణిలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని ఏరియా యాజమాన్యం శనివారం ప్రకటనలో తెలిపింది. ఏరియాలోని ఆర్కేపి ఓసిపి లో సీనియర్ సర్వే అధికారి గా విధులు నిర్వహిస్తున్న మన్నెపల్లి శేఖర్, కాసీపేట గనిలో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే సంతోష్ లను ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక చేయడం జరిగిందన్నారు. మన్నెపల్లి శేఖర్ కు కొత్తగూడెం ప్రకాష్ స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్ లో సంస్థ సిఎండి ఎన్ బలరాం చేతుల మీదుగా సన్మానం, ప్రశంస పత్రం అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా కే సంతోష్ కు ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏరియా జిఎం ఏ మనోహర్ చేతులు మీదుగా సన్మానంతో పాటు ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.